19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 28 మే 2025 పేజీలు : 8

# రిమాండ్ ఖైదీ పరారీ



**చురకలు విలేఖరి,జగిత్యాల, మే, 27 :** జగిత్యాల సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న పెగడపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన జున్ను ప్రసాద్ ను కొడిమ్యాల పిఎస్ లో నమోదైన మరో కేసు విషయంలో కోర్టు కానిస్టేబుల్ సాగర్ పిటి వారెంట్ తో జగిత్యాల కోర్టులో హాజరు పరిచారు.కేసు డీటెయిల్స్ ను పరిశీలించిన మెజిస్ట్రేట్ నిందితుడు జున్ను ప్రసాద్ కు రిమాండ్ విధించారు. ఈ క్రమంలో ప్రసాద్ కుటుంబ సభ్యులతో కోర్టు ఆవరణలో మాట్లాడుతుండగా కోర్టు కానిస్టేబుల్ సాగర్ రిమాండ్ వారెంట్ తీసుకోవడానికి కోర్టు లోపలికి వెళ్ళాడు. ఇదే అదునుగా భావించిన జున్ను ప్రసాద్ కోర్టు కానిస్టేబుల్ సాగర్ కళ్ళుగప్పి పారిపోయాడు. పరారీలో ఉన్న నిందితుడు కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఖైదీ పరారు కావడంతో జగిత్యాల పట్టణం లో పోలీసులు కొన్ని గంటల పాటు మీడియా దృష్టికు రాకుండా గొప్యంగా ఉంచి పట్టణ పోలీసులు గాలింపు చేపట్టారు.



# నిద్రమత్తులో వ్యవస్థ





- -సేఫ్ జోన్‌గా ఎన్.టి.జెడ్.సి..
- -జగిత్యాల నుండి చత్తీస్ ఘడ్ కు సంబంధాలు..
- -దండకారణ్యంలో నిర్బంధంతో ఉత్తర తెలంగాణపై దృష్టి...
- -మావోయిస్టులపై నిఘా కరువు.
- -నిర్వీర్యమైన ప్రత్యేక విభాగాలు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 27:** కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల ఏరివేతకు 'ఆపరేషన్ కగార్' నిర్వహిస్తుండడంతో దండకారణ్యంలో వరుస ఎన్ కౌంటర్లతో మావోయిస్టు పార్టీ క్యాడర్ మృతి చెందుతున్నారు. గత కొంతకాలంగా మావోయిస్టు పార్టీ సేఫ్ జోన్ గా భావించిన దండకారణ్యం వీడి ఉత్తర తెలంగాణ జోనల్ కమిటి పరిధిలో గతంలో పట్టు ఉన్న ప్రాంతాలపై దృష్టి కేంద్రీకరించినట్లు తెలుస్తుంది. మావోయిస్టు పార్టీ దండకారణ్యం ఆంధ్రా, ఒరిస్సా బోర్డర్ కమిటీలు ఆ ప్రాంతంలో మంచి పట్టు ఉండడంతో గత దశాబ్దకాలంగా ఉత్తర తెలంగాణ జిల్లాల కమిటీలు కూడా ఈ ప్రాంతాలను వదిలి డి.కె.జెడ్.సి, ఏవోబీ బోర్డర్ కమిటీల ప్రాంతాలకే పరిమితమై అక్కడి నుండే అడపదడపా ఉత్తర తెలంగాణ జోన్ పరిధిలో కదలికలు జరుగుతున్నాయి. ఇటీవలే డి.కె.జెడ్.సి. ఏవోబీ ప్రాంతాల్లో ఆపరేషన్ కగార్తో తీవ్ర నిర్బంధం పెరగడం, వరస ఎన్ కౌంటర్లతో అగ్ర నాయకత్వం మృతి చెందడంతో ఉత్తర తెలంగాణ స్పెషల్ జోన్ పరిధిలో గతంలో పట్టు ఉన్న ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాలను సేఫ్ షెల్టర్ జోన్లుగా గత కొంతకాలంగా వాడుకుంటున్నట్లు తెలిసింది. దండకారణ్యం నుండి ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లా పరిధిలోని గోదావరి బెల్టు పరిధిలోని జగిత్యాల, నిర్మల్, మంచిర్యాల జిల్లాల నుండి జగిత్యాల జిల్లకు రవాణా సౌకర్యాలు గత దశాబ్ద కాలం నుండి మెరుగు పడడం, ఈ ప్రాంతాల్లో మావోయిస్టులకు గతంలో బలమైన మిలిటెంట్ వ్యవస్థ ఉండడంతో ఇప్పటికీ ఈ ప్రాంతాల్లో అడపదడప మావోయిస్టుల కదలికలు ఉంటున్నాయని తెలుస్తుంది. అయితే గతంలో పోలీస్ వ్యవస్థలో మావోయిస్టు క్యాడర్ మిలిటెంట్ వ్యవస్థపై పట్టు ఉన్న కొందరు పోలీస్ అధికారులు రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇతర జిల్లాలకు వెళ్లి పోవడం, ఐడి, స్పెషల్ పార్టీలు కూడా లేకపోవడం, పోలీస్ శాఖలోని నిఘా వ్యవస్థ కూడా ఇతర నేరాలు, తదితర సంఘటనలపై దృష్టి కేంద్రీకరించడానికే పరిమితం అవడంతో ఎన్.టి.జెడ్.సి పరిధిలో గతంలో తమ పట్టు ఉన్న ప్రాంతాలపై మావోలు దృష్టి కేంద్రీకరించినట్లు తెలుస్తుంది.

**పేలుడు పదార్ధాల సరఫరాతో....**

ఛత్తీస్గడ్ రాష్ట్రంలోని భూపాలపట్నం ప్రాంతంలో అక్కడి మావోయిస్టులకు జగిత్యాల జిల్లా జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ అయిన మురుగుపాలయ రాము జగిత్యాల జిల్లా నుండి ఛత్తీస్ ఘడ్ కు జెలిటిన్ స్టిక్స్, డికార్డ్ ప్యూజులు తరలిస్తుండగా పోలీసులు అరెస్టు చేశారు. వృత్తిరీత్యా ఆర్ఎంపి డాక్టర్ అయినా రాము 2014 వరకు బోయినిపెల్లి మండలం స్తంభంపల్లిలో ఆర్ఎంపిగా ప్రాక్టీస్ చేశాడు. 2017లో రాముకు ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా భూపాలపట్నం గ్రామానికిచెందిన ఓ మహిళతో జరిగింది. రాము భార్య మహారాష్ట్రలో ప్రభుత్వ టీచర్ కావడంతో రాము సిరంచ మండలం అసరెల్లిలో ఆర్ఎంపి వైద్యుడిగా చలామణి అవుతున్నాడు. ఈ క్రమంలో మావోయిస్టులకు చికిత్స చేసి వారితో పరిచయం పెంచుకున్న రాము తనకున్నా ఆర్థిక కష్టాలను అధిగమించడానికి మావోయిస్టులకు పేలుడు పదార్థాలను సరఫరా చేసి డబ్బులు సంపాదించవచ్చని భావించాడు. దీంతో కరీంనగర్ జిల్లా బావుపేట, జగిత్యాల జిల్లా కొండగట్టులో తనకు కార్వీలు ఉన్నాయని, వాటి నిర్వహణకు జెలిటెన్ స్టిక్స్, డికార్డ్ ప్యూజులు అవసరమని జగిత్యాల జిల్లా వెల్గటూర్ కు చెందిన వనపర్తి తిరుపతికి ఉన్న మ్యాగ్జిన్స్ నుండి గత ఏడాది ఆగస్టులో జెలిటిన్ స్టిక్స్ 3 బాక్సులు, డికార్డ్ ప్యూజులు రెండు బెండల్లు రూ.29,700లకు కొనుగోలు చేసి తన కారులో ధర్మపురి, మంచిర్యాల, చెన్నూరు మీదుగా భూపాలపట్నంలోని అటవీ ప్రాంతానికి తరలించి మావోయిస్టులకు ప్రథమ చికిత్స చేసే సందర్భంగా తన వద్ద పేలుడు పదార్ధాలు ఉన్నాయని చెప్పి, వాటిని మావోయిస్టులకు రూ.6 లక్షలకు విక్రయించాడు. ఆర్పిఎం రాము ఇటీవలే మావోయిస్టులను కలువగా వరదలి గ్రామ ఉప సర్పంచ్ అయిన రమేష్ ను కలువాలని సూచించగా, రమేష్ ను కలిసిన రాము రూ.15 లక్షలకు బేరం కుదుర్చుకొని రూ.10 లక్షలు రమేష్ నుండి మొదటి విడత డబ్బులు తీసుకున్నాడు. ఈ నెల 15న జగిత్యాలకు వచ్చిన రాము 16న తిరుపతిని సంప్రదించి రూ.64 వలకు పేలుడు పదార్థాలకు కొనుగోలు చేసి 18న భూపాలపట్నం తీసుకెళ్తుండగా పోలాస అగ్రికల్చర్ కళాశాల వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా పేలుడు పదార్థాలతో పోలీసులకు చిక్కాడు. రాము వద్ద జిలిటెన్ స్టిక్స్, ఎలక్ట్రానిక్ డిటోనేటర్లు, డికార్డ్ ప్యూజులతో పాటు రూ.7.50లక్షల నగదుతో పట్టుబడ్డాడు. దీంతో రామును అదుపులోకి తీసుకున్న పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. జిల్లాలోని మల్యాల, ధర్మపురి సర్కిళ్ల పరిధి నుంచి జిలిటెన్ స్టిక్స్, ఇతర పేలుడు పదార్థాలు సరఫరా అవుతున్నట్లు కేంద్ర నిఘా బృందాలు ఇటీవలే ఛత్తీస్ ఘడ్ ఎన్ కౌంటర్లో లభించిన కీలకమైన సమాచారంతోనే ఇక్కడి పోలీసులకు సమాచారం అందించడంతో ఆర్ఎంపి రామును అరెస్టు చేసినట్లు తెలిసింది. పేలుడు పదార్థాల విక్రయాల విషయంలో ఉన్నతాధికారులు అనుమతి విషయంలో, లైసెన్స్ జారీ విషయంలో ఉదాసీనంగా వ్యవహరించినట్లు, ఈ విషయంలో పేలుడు పదార్థాల క్రయ, విక్రయాలపై నిఘావ్యవస్థలో లోపాలు ఉన్నట్లు తెలుస్తుంది. జగిత్యాల జిల్లాతో పాటు గోదావరి పోరుగు జిల్లాల నుండి భారీ ఎత్తున పేలుడు పదార్థాలు ఇతర ప్రాంతాలకు సరఫరా అవుతున్నట్లు తెలుస్తుంది. జగిత్యాల మండలానికి చెందిన వ్యక్తి ఛత్తీస్ ఘడ్ రాష్ట్రానికి ఇక్కడి నుంచి ఇంత పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలను జగిత్యాల జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లను దాటి, పొరుగు ఉన్న జిల్లాలను దాటి ఛత్తీస్గడ్ రాష్ట్రానికి పేలుడు పదార్థాలు అంత దూరం ఎలా సరఫరా చేశాడో, మరి నిఘావ్యవస్థ, ఇన్ని పోలీస్ స్టేషన్లు చెకో పోస్టులు దాటి ఇతర రాష్ట్రానికి ఎలా సరఫరా చేశాడోనని ఈ సంఘటన ఉన్నతాధికారులను తలలు పట్టుకునేట్లు చేసింది. గతంలో ఛత్తీస్ ఘడ్ పోలీసులు జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామానికి చెందిన పోగుల రాజేశం అనే వ్యక్తిని అరెస్టు చేసి ఛత్తీసుడు తరలించారు. స్థానిక పోలీసులకు తెలియకుండానే ఛత్తీస్ ఘడ్ పోలీసులు పోగుల రాజేశంను అరెస్టు చేయడంతో ఇక్కడి నిఘా వ్యవస్థ తలపట్టుకున్నట్లు అయింది. ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన రాజ్ కుమార్ అనే వ్యక్తి అజ్ఞాతంలోకి వెళ్లి మావోయిస్టుల్లో కలిసినట్లు. గతంలో ఇతర ప్రాంతాల పోలీసులు ద్వారానే తెలిసింది.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 27 :** మెట్ పల్లి మండలంలోని ఆత్మకూర్-ఆత్మనగర్ ఇరుగ్రామాలకు చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం మంగళవారం ఎన్నిక కాగా, అధ్యక్షులుగా కాసోజీ ప్రణయ్, ఉపాధ్యక్షులు మెడిచెల్మెల గంగాధర్, కోశాధికారి మేడిచెల్మెల రాజేష్,కార్యదర్శి దొంతి మారుతి,దొంతి శివ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని సంఘ సభ్యులు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమాల్లో మేడిచెల్మెల రవి,బ్రహ్మయ్య, రామదాసు,క్రాంతి, బెజ్జారపు శివ,నర్సయ్య,కృష్ణ,నోముల రవి,దొంతి రవి,అమర్, అరవింద్,కాశోజీ శ్రీను,రమేష్,శశి గంగాధర్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యేకు ఆహ్వానం



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 27 :** రైతుబడి యూట్యూబ్ ఛానల్ సభ్యులు మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జూన్ 9,10 తేదీల్లో కరీంనగర్ లో నిర్వహించనున్న అగ్రి షో కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతుబడి యూట్యూబ్ ఛానల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులను అడ్డుకున్న గ్రామస్తులు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 27 :** ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామ శివారులోని దర్గావలీ గుట్ట వద్ద అక్రమ కట్టడాలను కూల్చివేయాలని జిల్లా కలెక్టర్కు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో పిర్యాదు చేశారు, వారి ఫిర్యాదు మేరకు మంగళవారం తెల్లవారుజామున 6 గంటలకు ఎల్లారెడ్డిపేట రెవెన్యూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అక్రమ కట్టడాన్ని జెసిబి సహాయంతో కూల్చివేశారు.దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి దీంతో పోలీసులు గుట్ట వద్ద 144 సెక్షన్ విధించారు.అక్కడ పోలీస్ భలగాలు పెద్ద ఎత్తున మోహరించాయి.అయినప్పటికీ బిజెపి ఎల్లారెడ్డి పేట మండల శాఖ అధ్యక్షులు రేపాక రామచంద్రా రెడ్డి గుట్ట వద్ద నే ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగిందని వివిధ వాట్సాప్ ఫేస్బుక్లలో ప్రకటించారు. 144 సెక్షన్ విధించినట్లు గుట్ట వద్దకు ఎవరు కూడా రావద్దని తహసిల్దార్ సుజాత ప్రకటించారు.ఎల్లారెడ్డిపేట ఎస్సై రమాకాంత్ , ట్రైనింగ్ ఎస్సై లక్షణ్ ల ఆధ్వర్యంలో సింగారం బ్రిడ్జి వద్ద పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు.అదే సమయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రెడబోయిని గోపి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ శ్రేణులు అక్కడికి చేరుకొని గుట్టను సందర్శిస్తామని రావడంతో సింగారం మాజీ సర్పంచ్ మల్లేశం ఆధ్వర్యంలో సింగారం గ్రామస్తులువారిని అడ్డుకున్నారు బిజెపి పార్టీ కి వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు.దర్గావలీ గుట్ట వద్ద ప్రతి ఏటా ఆజీజ్ బాయి తన స్వంత ఖర్చులతో ఉర్సు ఉత్సవాలను రెండు రోజుల పాటు పెద్ద ఎత్తున నిర్వహిస్తూ రెండు రోజుల పాటు అన్నదానం కవాలీ పోగ్రామ్ నిర్వహిస్తూ దర్గావలీ గుట్టను అభివృద్ధి చేస్తున్నాడని గ్రామస్తులు పండుగలు చేసుకోడానికి గ్రామస్థుల కోసం ఇటీవల రేకుల షెడ్డు నిర్మించాడని బిజెపి పార్టీ వాళ్ళు కలెక్టర్ కు పిర్యాదు చేయగా వారి పిర్యాదు మేరకే స్థానిక తహశీల్దార్ సుజాత మంగళవారం జెసిబి సహాయం తో కూల్చివేయించడం జరిగిందని ఇది అన్యాయం అని అందుకే మా గ్రామానికి బిజెపి పార్టీ వాళ్ళు రావద్దని గ్రామస్తులు అడ్డుకున్నారు, దీంతో గ్రామస్తులకు బిజెపి పార్టీ నాయకుల మధ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది ఇరువురు తోసుకోవడం, వాగ్వివాదం చేసుకోవడంతో సింగారం గుట్ట వద్ద 144 యాక్ట్ అమల్లో ఉన్నందున ఎవ్వరు అక్కడికి వెళ్లడానికి వీలులేదని పోలీసులు బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి తో పాటు బిజెపి పార్టీ శ్రేణులు అందర్నీ వ్యాన్లు ఎక్కించి ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ తరలించారు.

# పెట నూతన కార్యవర్గాన్ని సన్మానించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 27 :** వ్యాయామ ఉపాధ్యాయులు సమాజంలో చాలా కీలకమని మరియు వారి ద్వారానే విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు విజయం సాధించే మార్గాలు తెలుస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలలో నూతనంగా ఏర్పడిన కరీంనగర్ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులను ఘనంగా సన్మానించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సన్మాన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాయామ విద్య ద్వారా విద్యార్థులకు అనేక లాభాలు జరుగుతాయని మరియు విద్యను అత్యుత్తమ మార్గంలో బోధించేది వ్యాయామ విద్య ఉపాధ్యాయులు మాత్రమేనని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలుపుతూ ప్రతి ఒక్కరు వ్యాయామ ఉపాధ్యాయుల మాటలను అనుసరించి అమలుపరిచి విజయం వైపు పయనించాలని సూచించారు.కరీంనగర్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులకు తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక స్థానం ఉన్నదని వారి ద్వారా కరీంనగర్ జిల్లా ఖ్యాతి రెట్టింపు అవుతున్నాయని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు.అదేవిధంగా పెటా వారికి అల్ఫోర్స్ విద్యాసంస్థల తరఫున అన్నివేళలో అందుబాటులో ఉంటామని మరియు వారు చేపట్టే కార్యక్రమాలకు ప్రోత్సాహాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో నూతనంగా ఏర్పాటైన కరీంనగర్ జిల్లా న్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం కార్యవర్గాన్ని వారు సన్మానించారు అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ శంకరయ్యని, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సిహెచ్ శ్రీనివాస్, సంఘ అధ్యక్షులు ఎస్.సారయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బి. జ్యోతి ను కూడా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పెటా సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి






**చురకలు విలేకరి, వెల్గటూర్, మే 27:** విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, సైబర్ నేరాల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం వెల్గటూర్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ పరిసరాలను, పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్, 5ఎస్ అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాల ను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాలపై వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం గస్తీ నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్ ,ఎస్ఐలు ఉమా సాగర్, సతీష్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ వ్యవస్థ బలోపేతం దిశగా అడుగులు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 27:** వచ్చే నెల 2 నుంచి కొత్త రెవెన్యూ పాలనకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిన గ్రామ రెవెన్యూ వ్యవస్థను తిరిగి ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తోంది. దీనికోసం గ్రామ పాలనాధికారి (జీ.పి.ఓ) పోస్టులను ప్రత్యేకంగా సృష్టించింది.వీరి నియామకంనకు సంబంధించి ఈ నెల 25 ఆదివారం రాత పరీక్ష నిర్వహించారు.జిల్లాలోని మొత్తం 286 రెవెన్యూ గ్రామాల్లో గతంలో వీ.ఆర్.ఓ,వీ.ఆర్.ఏ.లు గా పని చేసిన అనుభవం ఉన్న వారికి జీ.పి.ఓ.లుగా అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈ మేరకు వారి నుంచి దరఖాస్తులను స్వీకరించింది. 2018 లో రెండోసారి పాలనా పగ్గాలు చేపట్టిన బి.ఆర్.ఎస్.ప్రభుత్వం రెవెన్యూ శాఖను నిర్లక్ష్యం చేసిందని ప్రజల నుంచి ఆందోళనలు వ్యక్తమయ్యాయి.రైతులకు భూమి హక్కును ధాఖలు పరిచే పట్టాదారు పాస్ పుస్తకాల చట్టము -2011 రద్దు చేసి ,దాని స్థానంలో కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాల చట్టం-2020 ని అమల్లోకి తెచ్చింది.మరో ఉత్తర్వు ను జారీ చేసి గ్రామ రెవెన్యూ అధికారుల వ్యవస్థ ను రద్దు చేసింది..ధరణి తో రైతుల కష్టాలు రెట్టింపయ్యాయి.ఈ నేపథ్యంలో గతంలోని రెవెన్యూ లోపాలను సరిదిద్దడానికి భూభారతి ని కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించింది. కాగా గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను బి.ఆర్.ఎస్. ప్రభుత్వం రద్దు చేసే నాటికి జిల్లాలోని 286 రెవెన్యూ గ్రామాల్లో పని చేసే వి.ఆర్.ఓ,వీ.ఆర్.ఏ. లను వివిధ ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేశారు.ఇందులో ఇంటర్ విద్యార్హత తో 5 ఏండ్లు పూర్తి చేసిన వారు ,డిగ్రీ,పి.జీ.విద్యార్హత తో ఎంపికయిన వీ.ఆర్.ఏ.లు,వీ.ఆర్.ఓ.లు కూడా నేరుగా జీ.పి.ఓ.ల కోసం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 149 మంది నిబంధనల మేరకు దరఖాస్తు చేసుకున్న వారిని రాత పరీక్షకు అర్హులుగా అధికారులు నిర్ణయించారు.జిల్లాలో జీ.పి.ఓ. పరీక్షలకు 142 మంది హాజరయ్యారు. పరీక్షల్లో పాసైన వారికి జూన్ 2 నుంచి ఎంపిక చేసిన గ్రామాల్లో జీ.పి.వోలుగా సేవలు అందించనున్నారు.రెవెన్యూ గ్రామానికి ఒకరి చొప్పున నియమించనున్నారు. అలాగే జూన్ 2 నుంచి రిజిస్ట్రేషన్ లకు స్లాట్ బుకింగ్ విధానం ను రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి తీసుకొస్తున్నట్లు రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు అవినీతికి దూరంగా ఉంటూ ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని మంత్రి ఆదేశించారు.

# అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదు

**-స్థానిక ఎన్నికల కోసం ఇప్పటినుండే కష్టపడి పార్టీ నాయకులని గెలిపించుకోవాలి**

**-జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విధ్యసాగర్ రావు,కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**





ఇబ్రహీంపట్నం మండల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (27) :** అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలపై లేదని,తెలంగాణ రాష్ట్రం లో స్ధానిక ఎన్నికల కోసం ఇప్పటినుండే కష్టపడి పార్టీ నాయకులని గెలిపించు కోవాలని జగిత్యాల జిల్లా భిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విధ్యసాగర్ రావు,కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌లు అన్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గూడేటి కాపు సంఘ భవనంలో మంగళవారం ఏర్పాటుచేసిన ఇబ్రహీంపట్నం మండల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొ న్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతు తెలంగాణ ఆడబిడ్డల పెళ్ళికి ఇస్తానన్న తులం బంగారం ఇవ్వకుండా మోసం చేసి ప్రపంచ సుందరీమణులకు ఒక్కొక్కరికి 30 తులాల బంగారం ఎలా ఇస్తున్నావని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.నన్ను కొస్తే రూపాయి కూడ లేవంటివి మరి 200 కోట్లు ఎక్కడివన్నారు.అందాల పోటీలకు వచ్చిన సుందరిమణులకు 30 తులాల బంగారం ఈయడం ఎవరి మెప్పు కోసమన్ని,మీకు తెలంగాణ ప్రజలు ఓట్లు వేసిర్రా లేక ఈ సుందరీమణులు వేసారా ఓట్లు అని ప్రశ్నించారు. తెలంగాణ ఆడబిడ్డలు నీకు ఓటు వేయడమే పాపమైదన్నారు.మరోవైపు రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనే దిక్కులేదు. కొనుగోలు కేంద్రాల్లో అన్నదాతలు రోజుల తరబడి వేచి చూసే పరిస్థితి ఉందని,అధికారం కోసం సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారం వచ్చాక ఆరు గ్యారంటీలను తుంగలో తొక్కరని,ఈ ఫార్ములా రేస్ వల్ల తెలంగాణ కు 750 కోట్లు లాభం వచ్చిందని అందాల పోటీలతో వచ్చిన లాభం ఏంటి అని ప్రశ్నించారు.అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ రేవంత్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలపై లేదన్నారు.రానున్న రోజుల్లో బీఆర్ఏస్ పార్టీ విజయాన్ని సాధించబోతుందని ధీమా వ్యక్తం చేశారు.స్థానిక ఎన్నికల కోసం ప్రతి ఒక్క కార్యకర్త ఇప్పటినుండే కష్టపడి మన నాయకులని గెలిపించు కోవలని సుచించారు.అనతరం ఎమ్మెల్యే సంజయ్ నాయకులు శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎల్లాల దశరథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కంఠం భారతి రమేష్ , మాజీ ఎంపీపీ జాజాల భీమేశ్వరి జగన్ , మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి,పార్టీ ప్రధానకార్యదర్శి నేమూరి సత్యనారాయణ ,సహకార సంఘం చైర్మన్ బద్దం గోఫి,ఏలేటి చిన్నారెడ్డి,సున్నం సత్యం, అసతి పెద్ద రాజం,దోనికెన నారయణ,జెడి సుమన్, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం తహశీల్దార్‌గా వరప్రసాద్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (27) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం తహసీల్దార్ గా వరప్రసాద్ మంగళవారం బాధ్యతలు స్వికరించారు. గతం లో ఇక్కడ పనిచేసిన తహశీల్దార్ తాత్కాలిక బదిలి పైన నిజామాబాద్ జిల్లా కు వెళ్ళగా వరప్రసాద్ భాధ్యతలను స్వికరించారు.కాగ సిబ్బంది తహశీల్దార్ ను సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శికి సన్మానం



**చురకలు విలేకరు ఎండపల్లి మే 27 :** బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా నూతనంగా నియామకమైన ఎలుక భగవాన్ యాదవ్ ను మంగళవారం వివిధ బిసి కుల సంఘాల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా సీనియర్ నాయకుడు, గౌడ సంఘం నాయకుడు తిరుమల ప్రమోద్ గౌడ్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఎండపల్లి మండల శాఖ అధ్యక్షుడు మందపల్లి శ్రీనివాస్ నాయి, గౌడ సంఘం యూత్ జిల్లా అధ్యక్షుడు వెలిచాల సతీష్ గౌడ్,కొండాపూర్ గ్రామ యాదవ సంఘం యువజన నాయకులు జల్లెల్ల నరేష్ యాదవ్, ఇసనవేణి తిరుపతి యాదవ్, పెతిక సంఘం నాయకుడు సుబ్బని రమేష్ వర్మ, గంగపుత్ర సంఘ నాయకుడు అరుగుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అహల్య భాయ్ హెూల్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



**-సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్**



**చురకలు విలేకరి,జగిత్యాల మే 27 :** రాణి అహల్యాబాయ్ హెూల్కర్ జీవితాన్ని ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలని సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ అన్నారు.సామాజిక సమరసత వేదిక జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహారాణి అహల్యాబాయ్ హెూల్కర్ త్రిశతాబ్ది ఉత్సవ ముగింపు కార్యక్రమము స్థానిక గీత విద్యాలయం పాఠశాలలో నిర్వహించారు.విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం,చిత్రలేఖనం అంశాలలో పోటీలు నిర్వహించి విజేతల కు బహు మతులు ప్రధానము చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గంగాధర్ మాట్లాడుతూ అతి సామాన్య కుటుంబంలో జన్మించి రాజ్యానికి మహారాణిగా ఉంటూ పాలనాపరంగా ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు. మహిళా సాధికారత కోసం కృషిచేసిన మహనీ యురాలు హెూల్కర్ అని కొనియా డారు.విదేశీ దండయాత్రలో దేశంలో దెబ్బతిన్న ప్రముఖ పుణ్యక్షేత్రాలైన కాశి, మధుర, సోమనాథ్, అయోధ్య తదితర దేవాలయాలను పునరుద్ధరించడమే కాకుండా అక్కడ భక్తుల కోసం అన్న సత్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. రాణి అహల్యబాయ్ హెూల్కర్ జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అంకం లక్ష్మణ్, డా.అరుణ సామాజిక సమరసత వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు కనికరం లచ్చన్న, కార్యదర్శి సోమిరెడ్డి భూమిరెడ్డి, ఉపాధ్యక్షులు సింహరాజు సూర్య నారాయణ,ఆకుతోట వెంకటరమణా రెడ్డి,ఇల్లెందులపురుషోత్తం, భోంధూకురి శ్రీనివాస్, భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు,అశోక్ రావు, లక్ష్మణరావు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన నిర్వహించిన ట్రైనింగు ఎస్సై



**చురకలు విలేకరి,బీర్ పూర్ మే 27 :** బీర్ పూర్ మండలం తుంగూర్ గ్రామంలో ఇషా ఇనిస్టిట్యూషన్‌లో కంప్యూటర్ శిక్షణ పొందుతున్న విద్యార్థులకు బీర్‌పూర్ ట్రైనింగ్ ఎస్సై రాజు మరియు సిబ్బంది ప్రస్తుతం ఉన్న రోజుల్లో ప్రతి ఒక్కరికి కంప్యూటర్ శిక్షణ తప్పనిసరి అని మాట్లాడుతూ విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లిష్ బుక్స్ మరియు పెన్స్ అందజేయడం జరిగింది.తదనంతరం స్టూడెంట్స్‌కి యువత గంజాయి మరియు మైనర్లు వాహనాలు డ్రైవింగ్ మీద అవగాహనా కల్పించడం జరిగింది యువత ఎటువంటి పరిస్థితుల్లో కూడ చెడు అలవాట్లకు బానిసలు కావద్దు అని వారికి తెలియజేయడం జరిగింది.కార్యక్రమం అనంతరం ఇషా వ్యవస్థాపకులు రాజేష్ ఎస్సైను శాలువాతో సన్మానించడం జరిగింది.

## ఛలో మెట్పల్లి పోస్టర్ ఆవిష్కరణ..



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 27 :** జూన్ 4వ తారీఖున కోరుట్ల నియోజకవర్గం మెట్పల్లి పట్టణంలో జరిగే మాలల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్నీ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి గారు ఆవిష్కరించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమానికి మాల కుల బాంధవులందరూ అధికసంఖ్యలో విచ్చేయాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో ప్రజాకవి గాయకులు షాన్ రెంజర్ల రాజేష్,బత్తులనరేష్ ఎస్ఎస్డి రాష్ట్ర అధ్యక్షులు, కారంఇంద్రయ్య,దోసగణేష్ తలారిఆనందం,బత్తులభరత్ శేఖర్ రుద్ర బోడప్రశాంత్,సతీష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన నర్సింగరావు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 27 :** మల్లాపూర్ మండలం కుస్థాపూర్. రత్నాపూర్ గ్రామంలో SC సబ్ ప్లాన్ ద్వారా పలు అభివృద్ధి పనులకు గాను 23 లక్షల నిధులు మంజూరు చేపించి ఈ రోజు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభం చేసిన మన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు అనంతరం మల్లాపూర్ మండలం కేంద్రంలోని పోచమ్మ టెంపుల్ దగ్గర త్రాగు నీటి కొరకు బోరు మంజూరు చేపించి ఈ రోజు ప్రారంభం చేసిన మన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు.



# సీనియర్ సిటీజేన్స్ డిమాండ్లను పరిష్కరించాలి

**-రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల మే 27 :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ సిటీజేన్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో డివిజన్,మండల,గ్రామ ప్రతినిధులకు వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 పై అవగాహన కల్పించారు.అనంతరం అసోసియేషన్ ముద్రించిన సీనియర్ సిటీజేన్స్ పిలుపు పుస్తకాలను హరి ఆశోక్ కుమార్ సంఘ సభ్యులకు,వివిధ సంఘాల ప్రతినిధులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే గుర్తింపు పొందిన తమ అసోసియేషన్ సేవలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారన్నారు.సీనియర్ సిటీజేన్స్ కోసం ప్రత్యేక సంక్షేమ శాఖ కేంద్రంలో, రాష్ట్రంలో ఏర్పాటు చేయాలన్నారు. వృద్ధుల సమావేశ భవనం కోసం హైదరాబాద్‌లో,జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ భూమి కేటాయించి,భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని ,ఆర్టీసీ బస్సుల్లో వృద్ధులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాల ని,అన్నీ ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యసేవలు అందించాల న్నారు.,రైల్వే ఛార్జీల్లో వృద్ధులకు ఆపి వేసిన రాయితీలు పునరుద్ధరించాలని,పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని, తల్లిదండ్రుల,వృద్ధుల పోషణ సంక్షేమ చట్టము 2007లో ప్రతిపాదిం చిన సవరణ బిల్లు 2019ని కేంద్రం పార్లమెంట్‌లో పెట్టి ఆమోదింప జేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వేల్ముల ప్రకాశ్ రావు, కౌన్సెలింగ్ అధికారి పి.సి. హన్మంత్ రెడ్డి, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు వొజ్జెల బుచ్చిరెడ్డి,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.సత్యనారాయణ, నాయిని సంజీవ రావు, రాజ్ మోహన్,టి.రాజయ్య, డివిజన్ ల, మండలాల ,గ్రామాల సీనియర్ సిటీజేన్స్,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముగిసిన రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు

**-మండలంలో 1285 మంది దరఖాస్తు**

**-ఇంటర్వ్యూలకు హాజరైంది 1026**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (27) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లో రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు ముగిసినట్లు ఇబ్రహింపట్నం ఎంపీడీఓ సాంబరి చంద్రశేఖర్ మంగళవారం తెలిపారు.రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు గురువారం పారంభం కాగ , మండల పరిధిలో గ్రామాల యువకులు రాజీవ్ యువ వికాసం పథకం 2024-25 సవత్సరం నకు గాను కేటాయించబడిన బ్యాంకు అనుసంధాన స్వయం ఉపాధి పథకాలకు వ్యక్తిగత రుణాల కోసం ఆన్లైన్ ద్వారా 1285 మంది దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు కార్పోరేషన్ వారిగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో,సంబదిత భ్యాంకు అదికారులు ఇంటర్వ్యూ నిర్వహించామని ఎస్సీ 216,ఎస్టీ69,మైనారిటీ33,బిసి 708. మెత్తం1026 మంది ఇంట ర్వ్యూలకు హజరైనట్లు ఎంపిడిఓ తెలిపారు.

# అభివృద్ధి పనులకు భూమి పూజ



**చురకలు విలేకరి, మల్లాపూర్, మే 27 :** మల్లాపూర్ మండలంలోని పలు అభివృద్ధి పనులకు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు మంగళవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మల్లాపూర్ మండలంలోని కుస్తాపూర్, రత్నాపూర్ గ్రామాలలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన రూపాయలు 23 లక్షల నిధులతో భూమి పూజ చేశారు అలాగే మల్లాపూర్ లో నల్ల పోచమ్మ వద్ద జడ్పీ నిధుల నుంచి మంజూరైన 1,50,000లతో నిర్మించిన బోరుబావిని ప్రారంభించారు. మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన రూ.14,74,000 విలువైన సీఎంఆర్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, నల్ల బాపురెడ్డి, నల్ల రాజన్న అంతడవుల నర్సయ్య, నల్ల శ్రీనివాస్, బద్దం శేఖర్, కోటగిరి ఆనంద్, మరిపెల్లి మల్లయ్య, సోమా నాగార్జున రెడ్డి, సరికేల మహిపల్, నత్తి రాము, నిగా రవి, బద్దం సుధాకర్, పోతే శేఖర్, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పంట సాగుపై రైతులకు అవగాహన



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 27 :** రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు కార్యక్రమంలో భాగంగా తక్కువ ఎరువులతో ఎక్కువ మేలైన పంట సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించినట్లు సహాపరి శోధనా సంచాలకులు డా.డి శ్రీలత పేర్కొన్నారు. ఈ మేరకు మెట్ పల్లీ మండలంలోని పెద్దపూర్ గ్రామంలో మంగళవారం ప్రొపెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ పొలస వారి ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి దీపిక సమక్షంలో రైతు ముంగిట్లో శాస్త్రవేతలు కార్యక్రమం నిర్వహించారు.వానాకాలం పంట సాగుకు రైతులను సిద్ధం చేస్తూ కార్యక్రమానికి సంబంధించిన అంశాలు గురించి రైతులకు వివరించారు. రసాయన ఎరువులను ఎక్కువ మొత్తంలో వియోగించవద్దని పంటమార్పిడి సరైన ప్రణాళికతో జరిపితే పంట అధిక దిగుబడితో పాటు రైతుకు తక్కువ ఖర్చు అవుతుందని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రీసేర్చ్ అసోసియేట్ వేణు రెడ్డి,విస్తీర్ణ అధికారి నరేష్,రైతులు పాల్గొన్నారు.

## డాక్టర్ గంగాసాగర్‌కు సన్మానం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 27 :** మెట్ పల్లి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఇటీవల ఐఎంఏ జాతీయ వైద్య విధాన రాజ్యాంగ సవరణ కమిటీ మెంబర్ గా నియమితులైన ఐఎంఏ మెట్పల్లి అధ్యక్షులు డాక్టర్ గంగసాగర్ ని లయన్స్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు . ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయన చేసిన వైద్య సేవలకు మంచి గుర్తింపు వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్, సెక్రెటరీ గూండా రాకేష్, క్యాషియర్ నాంపల్లి వేణు గోపాల్, పోలీస్ శ్రీనివాస్, వెల్మల శ్రీనివాస్, అరుణ్ దీప్ గౌడ్, పలువురు పాల్గొన్నారుపాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, మే 27 :** మేమల్లాపూర్ మండల కేంద్రంలో సీఎం సహాయనీధి విడుదల అయిన చెక్కుల ను 40 మంది లబ్ధిదారులకు గాను 14.72.000/- రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేసిన మన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు.

## తహాశీల్దార్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (27) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం తహసీల్దార్ గా వరప్రసాద్ మంగళవారం బాధ్యతలు స్వికరించగా కాంగ్రెస్ పార్టి కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు సమక్షంలో ఇబ్రహింపట్నం కాంగ్రెస్ పార్టి నాయకులు తహాశీల్దార్ వరప్రసాద్ ను శాలువతో సన్మాణించి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమం లో మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ ,తిమ్మపుర్ సహకారసంఘం చైర్మన్ బస శ్రావణ్,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు దుదిగం గంగాధర్ పాల్గొన్నారు.

## ఘనంగా రాంచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,మే 27 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి కుమారుడు రాంచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంచంద్రారెడ్డి కుటుంబ సభ్యులు, నాయకులతో కలసి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# యూట్యూబర్ చిలుక ప్రవీణ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, మే 27 :** ఇస్లాం ప్రవక్త మహనీయ మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అనుచితంగా వ్యాఖ్యలు చేసిన యూన్యూస్ యూట్యూబర్ హైదరాబాద్ యూసుఫ్ గూడా కు చెందిన చిలుక ప్రవీణ్ పై కరీంనగర్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో మంగళవారం ఎఫ్ఐఆర్ నమోదయింది. ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిలుక ప్రవీణ్ పై భారత న్యాయ సంహిత 196, 299, 353(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు కరీంనగర్ వన్ టౌన్ సిఐ బిల్లా కోటేశ్వర్ తెలిపారు. సోషల్ మీడియాలో మతవిద్వేషాలు రెచ్చగొడితే ఎంతటి వారైనా ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని గులాం అహ్మద్ హుస్సేన్ సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర డిజిపి కి, కరీంనగర్ సీపీకి విజ్ఞప్తి చేశారు. రాబోయే బక్రీద్ మాసంలో ముస్లింల మనోభావాలను కించపరిచే విధంగా సోషల్ మీడియాలో ఫేమస్ కావాలనే ఉద్దేశంతో ఇలాంటి నీచపు, నీతిమాలిన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని చిలుక ప్రవీణ్ ను, తక్షణమే అరెస్టు చేయాలని అతడి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రశాంతమైన తెలంగాణ రాష్ట్రంలో మత విద్వేషాలు రగిలించి హిందూ ముస్లింల మధ్య వైశ్యామ్యాలు పెంచేలా చిలుక ప్రవీణ్ కుట్రపూరితంగా కావాలని దురుద్దేశంతో మహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేశాడని ఆరోపించారు. చిలుక ప్రవీణ్ లాంటి చీడపురుగులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఏరి పారేయాలని ఇటువంటి దుష్టశక్తులకు తెలంగాణలో చోటు లేకుండా చేయాలని వీరిపై కఠిన చర్యలు తీసుకొని సిరిసంపదలతో విలసిల్లే సౌభాగ్యవంతమైన తెలంగాణ రాష్ట్రంగా ఉండేట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మృతుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత

**-రూ.50 వేలు ఆర్థిక సహాయం**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 27 :** మృతుని కుటుంబానికి అలనాటి తోటి విద్యార్థులు 50 వేల రూపాయలు అందజేశారు.తమతో పాటు చిన్నప్పుడు కలిసి చదువుకున్న మిత్రుడు మరణించడంతో అతనితోపాటు చదివిన పూర్వ విద్యార్థులు మృతుని కుటుంబానికి చేయూత అందించారు. 1987- 88 విద్యాసంవత్సరానికి చెందిన బ్యాచ్ మెట్ పెద్దపల్లి పట్టణం తెనుగువాడకు చెందిన దివ్యాంగుడు లక్ష్మీరాజం ఇటీవల మృతి చెందగా చిన్ననాటి స్నేహితులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. స్నేహితులంతా కలిసి రూ. 50 వేలు విరాళాలు సేకరించి మృతుని కుమార్తె పేరు మీద ఫిక్స్ డ్ డిపాజిట్ చేసి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో కజ్జపు భగవాన్, అల్లెంకి శ్రీనివాస్, సాదుల శ్రీనివాస్, మంచాల సతీష్, కేశెట్టి రవీందర్, బత్తుల వెంకటేశ్వర్లు, షఫీ, శ్రీనివాస్, రమణ, రామిల్ల బాపు, జావిద్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారం కోల్పోవడాన్ని జీర్ణించుకోలేక పోతున్న బిఆర్ఎస్ నాయకులు

**-క్యాంపు ఆఫీసులో ఫోటో పెట్టే బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఫోటో కాల్ గురించి మాట్లాడాలే**

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 27 :** అధికారం కోల్పోయి 16 నెలలకే బిఆర్ఎస్ పార్టీ నాయకులు జీర్ణించు కోలేక పోతున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య లు పేర్కొన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకు లు వారి సొంత ఇంట్లో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెడుతున్నట్టు ఫీల్ అవుతు న్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఒకవైపు సంక్షేమ మరోవైపు అభివృద్ధి చేస్తున్నప్పటికీ బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న విమర్శలను పై పైకి వచ్చుడు ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు.అది సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కాబట్టి అందులో ఫోటో కాల్ ప్రకారం మీరు ఎన్ని అరాచకాలు చేసిన ఎన్ని బెదిరింపుల గురిచేసిన భయపడే టోడు ఇక్కడ ఎవరు లేరన్నా రు తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టడం ఆగదన్నారు.అన్ని ప్రభుత్వ కార్యాల యాల్లో సీఎం ఫోటో పెట్టినట్లు క్యాంప్ ఆఫీసులో కూడా ఫోటో పెట్టి తీరాల్సిందేనన్నారు.ఎవరు తప్పు చేసినా శిక్ష తప్పదు అన్నారు,మీ లెక్క అగాజం ఆగాజం మేం మాట్లాడం,,,, మీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రులు కేటీఆర్ హరీష్ రావు ల భాగోతం బయట పెట్టుడేనని అయన గుర్తు చేశారు.బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మాట్లాడుతూ సిరిసిల్ల క్యాంపు ఆఫీసులో ఫోటో కాల్ ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి గారి ఫోటో పెట్టే బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఫోటో కాల్ గురించి మాట్లాడాలే నని అన్నారు.సిరిసిల్ల ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఫోటో కాల్ పాటించడం లేదని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించడంలో అర్థం లేదన్నారు ప్రోటోకాల్ ఉల్లంఘిస్తున్నా డని జిల్లా ఎస్పీకి పోలీసులకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేయడం సిగ్గుచేటు అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి గారి ఫోటో క్యాంప్ ఆఫీస్ లో పెట్టి పత్రిక ప్రకటన చేసినతర్వాతే బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడాలే అంత వరదాకా మాట్లాడే అర్హత లేదన్నారు.గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రోటోకాల్ ఉల్లంఘించి శీలాపలకాలపై మాజీ టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు పేరు పెట్టడం అదేవిధంగా ప్రోటోకాల్ ఉల్లంఘించి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య ప్రభుత్వ సభలు సమావేశాల్లో పాల్గొన్నారు అని అప్పుడు లేని ఫోటో కాల్ ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు గుర్తుకు వచ్చిందా అని ఆయన ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యం తినుకుంటా పేద ప్రజలు సంతోషంగా ఉంటే బిఆర్ఎస్ పార్టీ నాయకులకు పని పాట లేక కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై నాయకులపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు గత పది సంవత్సరాలుగా ఆక్రమంగా సంపాదించి అహంకారంతో ఇంకా అధికారంలో ఉన్నట్లు వ్యవహరించడం మానుకోవాలని , ప్రస్తుతం అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం తమదని ఆయన అన్నారు,తాము అధికారంలో ఉండి తప్పులు చేస్తే ప్రతిపక్షగా నాయ కులుగా ప్రశ్నించే అధికారం మీకు ఉంటుందని ఆయన గుర్తు చేశారు,ఈ సమావేశంలో ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామ్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్రెడ్డి, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి, పందిళ్ల లింగం గౌడ్,గుర్రపు రాములు వంగ మల్లారెడ్డి, బండారి బాల్రెడ్డి,రఫిక్ అనవేణి రవియాదవ్,రోడ్డ రామచంద్రం ,దండు శ్రీనివాస్ ముదిరాజ్, సత్తయ్య ,గంగన్న యాదవ్, పొన్నాల మల్లారెడ్డి, మామిళ్ల కిషన్ దేవయ్య , గంట బుచ్చా గౌడు, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, పుల్లయ్య గారి తిరుపతి గౌడ్, గంట ఆంజనేయులు గౌడు , బుచ్చి లింగి సంతోష్ గౌడ్ , ఏఎంసి డైరెక్టర్లు మండే శ్రీనివాస్ యాదవ్ సూడిది రాజేందర్ , గణపతి నాయక్ మేడిపల్లి రవీందర్, పొన్నాల తిరుపతిరెడ్డి శెట్టిపల్లి బాలయ్య, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు,

# సన్మానం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, మే 27 :** రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద కార్మిక సంఘం జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు మాజీ గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ గొల్లపల్లి చంద్ర శేఖర్ గౌడ్ మెట్ పల్లి పట్టణానికి వచ్చి ఇటీవల ఎన్నికైన మెట్పల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పూదరి సుధాకర్ గౌడ్ ని మరియు డైరెక్టర్లను ఇటీవల పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన చర్ల పెల్లి ఆనంద్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ గీత కార్మికులు అందరూ ఏకం కావాలని ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందేందుకు ప్రతి ఒక్కరూ నాయకులు కృషి చేయాలని అలాగే ప్రభుత్వం గౌడ కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపూరి శ్రీనివాస్ జుంగుల మారుతి, ఉత్కం సాయ గౌడ్, డైరెక్టర్లు ఏనుగందుల శ్రీనివాస్ గౌడ్ , పోన్నం శ్రీనివాస్ ,ప్రణయ్ , రమేష్ రాజేందర్, పుల్ల చిన్నయ్య, చిన్న అంజయ్య గౌడ్, బాగు శంకర్ గౌడ్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ డైరెక్టర్లు గీత కార్మిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి ప్రాణాంతకం కాదు

**-టీబి సూపర్ వైజర్ మహేష్ వెల్లడి**



**జగిత్యాల ప్రతినిధి మే 27 :** క్షయ వ్యాధి ప్రాణంతకం కాదని, దీనికి చికిత్స ఉందని టీబి సూపర్ వైజర్ మహేష్ అన్నారు.టీ బి ముక్తభారత్ కార్యక్రమం జిల్లాలోని బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ క్షయ వ్యాధి రాకుండా పలు జాగ్రత్తలు పాటించాలని ప్రజలను కోరారు.క్షయ ప్రాణాంతకం కాదని ట్రీట్మెంట్ చికిత్స కలదని డాక్టర్ల ద్వారా నిరూపితమైందన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ టీ మహేందర్ , పంచాయతీ కార్యదర్శి సిద్ధం సతీష్ కుమార్, సిహెచ్ఓ శ్రీనివాస్ , హెల్త్ స్టాప్ మహేష్, శోభన్, వెంకటేష్, మహేందర్, ఎంఎల్ హెచ్పి సౌమ్య, ఏఎన్ఎం జయసుధ , ఆశ కార్యకర్త సునంద, వెలుగొండ ఆశా కార్యకర్తలు చిన్నాపూర్ ప్రజలు పాల్గొనగా వైద్య సిబ్బంది టీ బి పరీక్షలు నిర్వహించారు.

# ఈ శ్రమ్‌లో పేరు నమోదు చేసుకోవాలి

**-కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ సురేంద్ర కుమార్**




**జగిత్యాల ప్రతినిధి మే 27 :** జిల్లాలో ఫుడ్ డెలివరీ, హెూమ్ సర్వీసెస్, కొరియర్ సర్వీసెస్, ఎసీ టెక్నిషియన్స్, గ్రాఫిక్ డిజైనర్స్, వీడియో ఎడిటర్స్, ఉబర్, ఓలా, రాపిడో, స్విగ్గి. జోమోటో, జెప్టో, అర్బన్ కంపెనీ మొదలగు ఆన్లైన్ ప్లాట్ ఫారం లో విధులు చేసేవారు తప్పనిసరిగా ఈ-శ్రమ్ పోర్టల్ లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని కార్మిక శాఖ అసిస్టెంట్ కమీషనర్ సురేంద్రకుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తమ పేరు నమోదు చేసుకున్న కార్మికులు ప్రభుత్వం అమలు చేసే సాంఘిక సంక్షేమ పథకాలు వీరికి వర్తిస్తాయని తెలిపారు. దీనికి గాను తమ మొబైల్ నంబరు, ఆధార్ కార్డు, పాన్ కార్డు ద్వారా సొంతంగా గానీ, సి.ఎస్.సి సెంటర్లలో గానీ తమ పేరు నమోదు చేసుకొని యూనిక్ గుర్తింపు కార్డు పొందగలరని తెలిపారు.

# సాంకేతికతను అందిపుచ్చుకుని సత్వర సమస్యల పరిష్కారం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 27:** విద్యుత్ వినియోగదారులు వాట్సాప్ చాట్ ద్వారా కూడా తమ విద్యుత్ సంబంధిత సమస్యలను తెలపవచ్చని జగిత్యాల సర్కిల్ సూపెరిండెంట్ ఇంజనీర్ సాలియా నాయక్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మొదటగా వినియోగదారులు తమ మొబైల్ నుండి వాట్సాప్ లో 7901628348 నంబర్ కు హాయ్ అని చాట్ చేయగానే హాయ్ టీజీ ఎన్పీడీసీఎల్ కాల్ సెంటర్ కు స్వాగతం అని వచ్చి అందులో రిజిస్టర్ కంప్లైంట్ , ట్రాక్ కంప్లైంట్, చాట్ విత్ ఏజెంట్ అని వస్తుందని, అందులో రిజిస్టర్ కంప్లైంట్ ఎంటర్ చేయగానే విత్ యూనిక్ సర్వీస్ నంబర్, విత్ అవుట్ యూనిక్ సర్వీస్ నంబర్, ప్రీవియస్ మెను వస్తుందన్నారు. ఇలా విత్ యూనిక్ సర్వీస్ నంబర్ ఎంటర్ చేయగానే వినియోగదారుని విద్యుత్ సర్వీస్ వివరాలు వస్తాయని, వివరాలను ఓకే చేయగానే కంప్లైంట్కు సంబంధించిన వివిధ రకాలు సవివరంగా మెనూలో కనపడుతాయన్నారు. అందులో కంప్లైంట్కు సంబంధించి సబ్ టైప్ లేదా చాట్ విత్ ఏజెంట్ వస్తుంది. ఇలా ఏజెంట్ తో చాట్ చేయవచ్చు లేదా కంప్లైంట్ నమోదు చేసుకోవచ్చని చెప్పారు.కంప్లైంట్ ఐడి తో ఒక నంబర్ జెనరేట్ అయ్యి మీ ఫిర్యాదు నమోదు చేయబడుతుందని, తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత అధికారికి నివేదించబడిందని అని వినియోగ దారునికి సమాచారం రూపకంగా మెసేజ్ వెళ్తుందని తెలిపారు.అలా భవిష్యత్తులో కంప్లైంట్ఐడితో వినియోగదారుని సమస్యను ట్రాక్ చేసుకోవచ్చని చెప్పారు. కంప్లైంట్ పూర్తి అయ్యిన పిదప వినియోగదారునికి సమాచారంతో పాటు ఐవిఆర్ఎస్ ద్వారా కాల్ వెళ్తుందని, అలాగే సమస్య పరిష్కరించిన తర్వాత ఫీడ్ బ్యాక్ ఇవ్వమని అడుగుతుంది లేదా సంతృప్తి చెందని యెడల మరల కంప్లైంట్ రిఓపెన్ చేయమని అడుగుతుందని చెప్పారు.టీజీఎన్పిడిసిఎల్ వెబ్ సైట్ లో వాట్సాప్ ఐకాన్ కనిపిస్తుందని ఆ ఐకాన్ క్లిక్ చేసుకొని చాట్ చేయవచ్చని చెప్పారు. వినియోగదారునికి ఉత్తమ సేవలు అందించడంలో భాగంగా సాంకేతికతను అందిపుచ్చుకుని సత్వర విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి వాట్సాప్ చాట్ బాట్ ఎంతో ఉపకరిస్తుందని చెప్పారు. టోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి కూడా సేవలు పొందగలరని కోరారు.

# ఆదివాసులపై హత్యాకాండను ఆపాలి

**-మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి**
**-ఆపరేషన్ కగార్కు వ్యతిరేకంగా జగిత్యాలలో శాంతి ర్యాలీ**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 27 :**ఆపరేషన్ కగార్ పేరుతో ప్రభుత్వం ఆదివాసులపై చేస్తున్న హత్యకాండను అపాలని ఐక్య వేదిక నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జగిత్యాల లో వామపక్ష, ప్రజాతంత్ర, అంబేద్కర్ వాదుల, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా నాయకులు శాంతిర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ ఆపరేషన్ కగర్ వెంటనే ఆపాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి కాల్పుల విరమణ ప్రకటించాలని పేర్కొన్నారు.ఆదివాసులపై ఇప్పటివరకు జరిగిన బూటకపు ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని, అలాగే రాజ్యాంగం లోని 5, 6వ షెడ్యూల్ని అమలుపరిచి ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు.అమరుల భౌతిక కాయాలన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వానికి నాయకులు విజ్ఞప్తి చేశారు. జీవించే హక్కు రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కని ప్రాథమిక హక్కులను హరించే ప్రభుత్వాలు ప్రజాస్వామ్యానికి మంచివి కావని ప్రజలకు ఈ వాస్తవాలు తెలియ నీయకుండా వారిని మతమౌఢ్యులుగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. ప్రజలు మేలుకోకపోతే అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను లేకుండా చేయాలని ప్రయత్నిస్తుందని ఈ విషయాల్లో ప్రజలు ప్రశ్నించే గొంతులకు అండగా నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉదన్నారు.ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, పౌర హక్కుల సంఘం నాయకులు పొన్నం రాజమల్లు, భారత్ బచావో నాయకులు పిట్టల నారాయణ,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు చింత భూమయ్య, గల్ఫ్ బాధిత సంఘం నాయకులు జిల్లా రవి గౌడ్,డివిఎల్పిఓ జిల్లా అధ్యక్షులు ఈ ప్రమోద్ కుమార్, ఏఐకేఎంఎస్ నాయకులు గాజంగి రాజేష్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ లేని స్కానింగ్

# మిషన్లు ఉంటే కఠిన చర్యలు తప్పవు

**-జిల్లా వైద్యాధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ పెద్దపల్లి 27 :** పెద్దపల్లి జిల్లాలో రిజిస్ట్రేషన్ లేని స్కానింగ్ సెంటర్లు ఉంటే వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి జిల్లా వైద్యాధికారిని డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అన్నారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో పి.సి.పియన్.డి.టి. అడ్వైజరి కమిటీ సమావేశాను డా. జి. అన్నా ప్రసన్నకుమారి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 31 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయినాయి అన్నారు. వీటిలో ప్రతి నెల కొన్నింటిని తనిఖీ చేస్తూ, అన్నీ కేంద్రాలు తనిఖీ అయ్యేలా చూస్తున్నాము అని అన్నారు. రిజిస్ట్రేషన్ లేకుండా స్కానింగ్ మిషన్ కలిగి ఉండడం నేరం అని, మా దృష్టి కి రాకుండా, ఇప్పటికైనా స్కానింగ్ మిషన్ కలిగి వున్న హాస్పిటల్ లు ఏమైనా వుంటే పి. సి. పి. ఎన్.డి.టి. చట్టం 1994 ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అని అన్నారు. లేనిచో కఠిన చర్యలు చట్ట ప్రకారం తీసుకోక తప్పదు అని అన్నారు.గోదావరిఖని లోని లోటస్ స్కాన్ కేంద్రం రిన్యూవల్ కొరకు, పెద్దపల్లి లోని తిరుమల ఆసుపత్రి న్యూ రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తులు సమర్పించగా, సలహా కమిటీ పరిశీలించి జిల్లా అప్రోప్రియేట్ అథారిటీకి సిఫార్సు చేసినారు.ఈ మధ్య తనిఖీ చేసిన స్కానింగ్ కేంద్రాలు మరియు తీసుకున్న చర్యలను, ఎదుర్కొన్న ప్రతిబంధకాలను ఈ కమిటీలో సమీక్షించారు. ఈ సంధర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.రాకేష్ చట్ట పరమైన సలహాలు ఇచ్చారు మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మరియు టీమ్ సభ్యులు గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం ను పకడ్బందీగా అమలు చేయుచున్నందుకు అడ్వైజరి కమిటీ సభ్యులు అభినందించారు మరియు ఇంకా తనిఖీలు పెంచాలి అని అన్నారు.ఈ సమావేశంలో డా. వి. వాణిశ్రీ, (ప్రోగ్రామ్ ఆఫీసర్ (యం.హెచ్.ఎన్), డా. ప్రవంతి, గైనకాలజిస్ట్, డా. రవీందర్ (పిడియాట్రిషియన్), కె. రాజగోపాల్, రెడ్ క్రాస్ సోసైటి, అధ్యక్షులు, జగన్ డి.పి. ఆర్. ఓ. పాల్గొన్నారు.

## వెల్లుల ఎల్లమ్మ హుండీ లెక్కింపు



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 27 :** మెట్ పల్లి మండలంలోని వెల్లుల శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం హుండీ లెక్కింపు జరిపినట్లు కార్యనిర్వహణ అధికారి కాంత రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జాతర అనంతరం హుండీ లెక్కింపులో భాగంగా దేవాదాయశాఖ డివిజనల్ పరిశీలకులు ఏం.రాజమొగిలి పర్యవేక్షణలో వివిధ సేవా టిక్కెట్లు, అమ్మవారి హుండీ ద్వారా మొత్తం రూ 29408 వచ్చినట్లు తెలిపారు.అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడానికి భక్తులు పెద్దఎత్తున తరలిరాగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసినట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి కే.కాంత రెడ్డి మాట్లాడారు. దేవాదాయ శాఖ డిప్యూటీ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు,కూకట్ల రాజేందర్, గుంటుక కేశవ,రవి,గంగాధర్, నర్సమ్మ ఉన్నారు.

## బీర్పూర్ తహసీల్దార్గా సుజాత



**చురకలు విలేకరి, బీర్ పూర్, మే 27 :** బీర్పూర్ మండల తహసీల్దార్ గా సుజాత మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సిరిసిల్ల జిల్లా నుండి వచ్చిన సుజాత జగిత్యాల కలెక్టర్ కార్యాలయంలో సూపరిండెంట్ గా పనిచేసి బీర్ పూర్ మండల తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టారు. డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, గిర్దావర్ రాహూల్, సిబ్బంది శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## కొండ్రికర్ల బ్రిడ్జికు నిధులు విడుదల

**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 27 :** ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న మెట్ పల్లి మండల కొండ్రికర్ల గ్రామంలోని వాగుపై బ్రిడ్జికి మహర్దశ వచ్చింది. గ్రామస్తుల మాట మేరకు ప్రభుత్వం నుంచి బ్రిడ్జి నిర్మాణానికి రూ 6కోట్ల80 లక్షల నిధులు విడుదల జరిగినట్లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు తెలిపారు.ఈ నిధులను మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు జువ్వాడి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపగా జువ్వాడి నర్సింగరావు,కృష్ణరావుకు గ్రామ ప్రజలు వారికి ధన్యవాదాలు తెలిపారు.

## నూతన ప్రెస్ క్లబ్ సభ్యులకు సన్మానం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 27 :** నూతనంగా ఎన్నికైన టియుడబ్ల్యూజె హెచ్-143 మెట్ పల్లి ప్రెస్ క్లబ్ కమిటీ ను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ మేరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన ఆంధ్రప్రభ ఆర్సీ ఇన్చార్జి లక్కం మల్లేశ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ 10టివి విలేకరి పుల్ల శ్రీనివాస్, కోశాధికారి సాక్షి మండల విలేకరి హరీష్ ను మంగళవారం పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో జువ్వాడి నర్సింగరావు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, నాయకులు కొమ్ముల రాజేశ్వర్ రెడ్డి, వెల్ముల శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగమూర్తి మాత రమాబాయి అంబేద్కర్ వర్ధంతి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 27 :** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖని పట్టణం లోని తెలంగాణ అంబేద్కర్ ట్రస్ట్ భవన్ లో,భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి,మాత రమాబాయి అంబేద్కర్ 89వ వర్ధంతిని నిర్వహించారు. తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాతరి రాయమల్లు, సీనియర్ హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, మాత రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం మాట్లాడారు, బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాయడంలో మాత రమాబాయి అంబేద్కర్‌ది కీలకపాత్ర అన్నారు,కటిక బీదరికాన్ని అనుభవిం చిన రమాబాయి అంబేద్కర్ దళిత బహుజన అనగారిన వర్గాల చైతన్యం కోసం తాను,తన నలుగురు పిల్లలు రక్తహీనత వ్యాధితో మృత్యువాత పడి, భారతదేశ బహుజనులకు దిక్సూచి అయ్యారని అన్నారు,అనగారిన వర్గాల కోసం మాత రమాబాయి అంబేద్కర్ పడిన శ్రమ త్యాగం స్ఫూర్తిని ఇవ్వడం వల్లనే బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం రాసిన సమయంలో అన్ని వర్గాలను పరిగణలోకి తీసుకొని భారత రాజ్యాంగాన్ని రాశారన్నారు, మాత రమాబాయి అంబేద్కర్ త్యాగం మరువలేమన్నారు,వారి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్య, సీనియర్ నాయకులు కలవల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాజా మాజీ సర్పంచ్లను అరెస్టు చేయడం అన్యాయం



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 27 :** ప్రజా భవన్ ప్రజావాణి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సురివి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని కార్యక్రమం ఈరోజు మంగళవారం ప్రజావాణి కార్యక్రమంలో వినపత్రం అందజేసే కార్యక్రమాన్ని పిలుపునివ్వడం జరిగింది నిన్న రాత్రి నుంచి పోలీసులు సర్పంచ్ల ఇండ్ల దగ్గర కాపువాసి అరెస్టు చేయడం ఇది చాలా దురదృష్టకరం ఎందుకంటే శాంతియుతంగా గాంధీ మార్గంలో పెండింగ్ బిల్లుల పరిష్కారం ప్రభుత్వం చేయాలని అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన పరిష్కారం చేయక పోవడంతో సర్పంచులను అర్ధరాత్రి అరెస్టు చేసి నిర్బంధించడం.సర్పంచుల కుటుంబాలను ఆదుకోవాలి.వినతి పత్రాలు అందజేయడం కూడా పాపమేనా.ఎంతోమంది సర్పంచులు అభివృద్ధి పనులు చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్ది అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుని మరణిస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు ప్రజా పాలన ప్రభుత్వం గ్రామ పంచా యతీలకు 153 కోట్లు ప్రకటిస్తున్నామని చెప్పి పెండింగ్ బి ల్లులు సర్పంచులకు అందలేదు కేవలం కాంట్రాక్టర్లకు SDF బిల్లులు విడుదల చేసి అవి సర్పంచ్ల పెండింగ్ అనడం అన్యాయం అవివేకం అవాస్తవం ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలలో తీర్మానాలు mB రికార్డ్ చేసి ఏఈ డిఈ తో రికార్డ్ చేయించి చెక్ మేజర్ చేయించి ఉన్నవి వాటిని వెంటనే గ్రామ పంచాయతీలకు స్టేట్ ఫైనాన్స్ SFC నిధులు ప్రభుత్వం విడుదల చేయాలని పలుసార్లు కోరిన మా పరిష్కారం చూపకపోవడంతో పైగా అరెస్టులు చేసిన మంచిదే కానీ సమస్య పరిష్కారం కావాలి.ఇప్పటికైనా ప్రభుత్వం పంచాయతీరాజ్ మినిస్టర్ సీతక్క గారు పెండింగ్ బిల్లులపై సమీక్ష సమావేశం పెంచాలని కోరుతున్నాం. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో తాజా మాజీ సర్పంచులను ముందస్తు అరెస్ట్ చేయడం చాలా బాధ కరం మన్నెంపల్లి సర్పంచ్ మేడి అంజయ్య,మల్లాపూర్ సర్పంచ్ మామిడి సతీష్,నేదునూరి సర్పంచ్ వడ్లూరి శంకర్ సర్పంచుల కుటుంబాల సమస్యలు పరిష్కారం కావాలి.

### తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను

# ఘనంగా నిర్వహించాలి : జియం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 27 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆర్జీ-3 & ఏపిఏ జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు సూచించారు.అందుకు తగిన ఏర్పాట్లను చేయాలని అన్నారు. జీ.ఎం కార్యాలయమునందు మంగళ వారం వివిధ గనుల,విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జూన్2 న అన్ని గనులు, విభాగాల్లో ఉదయం జాతీయ పతాకాన్ని ఎగరవేయాలని, గనులను, కార్యాలయాలను మామిడి తోరణాలతో, కొబ్బరి,అరటి ఆకులతో,రంగు రంగుల కాగితాలతో అలంకరించాలని సూచిం చారు.రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణము ముందు గల అమరవీరుల స్తూపానికి, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాలతో నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు. అనంతరం తెలంగాణ రన్ జి.ఎం కార్యాలయం వరకు జరుగు తుందని తెలిపారు.స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణములో సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, రుచికరమైన తెలంగాణ రుచులను తెలిపే తిను బండారాల స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ సంస్కృతి ని తెలిపేల సాంస్కృతిక కార్యక్రమాలు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ఉద్యోగులు, వారి కుటుంబాలకు సంతోషించేలా వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించుకోవాలని సంబంధిత అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.ఈ సమావేశంలో ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర్ బాబు, ఫైనాన్స్ ఏజియం పి.శ్రీనివాసులు, ఇంచార్జ్ ఎస్వోటుజియం బి.వి.సత్య నారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫౌంటింగ్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, మేనేజర్ కె.వి.రామరావు, డీజియం సిహెచ్ పి కాశీ విశ్వేశ్వర రావు, ఏరియా సర్వే అధికారి పి.జనార్ధన రెడ్డి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, అధికారులు చంద్ర శేఖర్, సుజీత్, ప్రవీణ్, సుధాకర్, నాగేశ్వరరావు, కళ్యాణ్ చక్రవర్తి, రాజేశ్వరి, గుర్రం శ్రీహరి, సునీల్ ప్రసాద్, రాజేశం, మురళీ, రవిచంద్ర తో పాటు వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## ఎల్ఒసి అందించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 27 :** జగిత్యాల పట్టణంలోని 6వ వార్డుకు చెందిన కొలగాని గంగ వెన్నెముక సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా గంగ ఆరోగ్య పరిస్థితిని స్థానిక నాయకులు కోలగాని సత్యం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నిమ్స్ లో ఆపరేషన్ నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా 2 లక్షల 50వేల రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించారు. మంగళవారం మంజూరైన ఎల్ఓసిని వారి కుటుంబ సభ్యులకి జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అందజేశారు. ఎల్ఓసి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కు గంగ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలగాని సత్యం ,కూతురు రాజేష్ ,ఒద్ది రామ్మోహన్ రావు, క్త్రోజీగిరి, కోటేశ్వర రావు, చిట్ల మనోహర్,శ్రీనివాస్,రవిశంకర్, జంగిలీ శశి,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 27 :** జగిత్యాల జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఒద్దినేని హరిచరణ్ రావు తండ్రి సురేందర్ రావు అనారోగ్యంతో మంగళవారం మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, పురుషోత్తం రావు,సురేందర్ రావు, ఒద్ది రామ్మోహన్ రావు,తదితరులున్నారు.

## డ్రగ్ ఫ్రీ సొసైటీ పోస్టర్ ఆవిష్కరణ



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 27 :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సెక్రటరీ బోగోజీ ముఖేష్ కన్నా ఆధ్వర్యంలో తయారు చేసిన డ్రగ్ ఫ్రీ సొసైటీ పోస్టర్లను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యువకులకు నిరుద్యోగులకు అండగా ఉంటుందని, యువకులు మత్తు పదార్థాలకు,డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఉన్నత చదువులు చదువుకొని పోటీ పరీక్షలకు సన్నద్ధులై ఉండాలని, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేశారని,10 సంవత్సరాలలో బిఆర్ఎస్ పాలనలో యువకుల జీవితాలు ఆగమయ్యాయని కాంగ్రెస్ పాలనలో డీఎస్సీ నిర్వహించామని 58వేలకు పైగా ఉద్యోగాలు నియామక పత్రాలను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని యువకులు ఉన్నత విద్యను అభ్యసించి పోటీ పరీక్షలకు సన్నద్ధులై ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ మీద అవగా హన సదస్సు కార్యక్రమాలు చేపడతామన్నారు.డ్రగ్ ఫ్రీ సొసైటీ పేరిట కార్యక్ర మాలు చేపడుతున్న సేవాదళ్ కాంగ్రెస్ కార్యదర్శి ముఖేష్ కన్నాను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు బండి సురేందర్, దయాకర్, రాజేష్, ఫయాజ్,ఫశీ, షమీ, వసంత తదితరులు పాల్గొన్నారు.

# భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర కీలకం



చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 27 : భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 26 నుండి సుమారు 50 పనిదినాల పాటు 269 మంది లైసెన్స్ డ్ సర్వేయర్లకు శిక్షణను ఇస్తున్నామని అన్నారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. వివిధ సందర్భాలలో ప్రభుత్వ అవసరాల సర్వే సమయంలో సర్వేయర్ల పాత్ర మరువలేనిదని అన్నారు. భూములకు సంబంధించి సర్వేయర్లు వివిధ రకాల సర్వే నిర్వహించాల్సి ఉంటుందని, ప్రభుత్వ భూముల సర్వే, అసైన్డ్ భూముల సర్వే, ప్రాజెక్టుల సందర్భంగా భూసేకరణకు సంబంధించి నిర్వహించే సర్వే ,ఎఫ్ లైన్ సర్వే వంటి సర్వేల సమయంలో సర్వేయర్లు ముఖ్యపాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ప్రత్యేకించి రెవెన్యూ కు సంబంధించి గ్రామాలు, మండలాల అంతర్గత సరిహద్దుల నిర్ణయంలో, అలాగే అంతర్గత సరిహద్దుల వివాదాల పరిష్కారానికి నిర్వహించే సర్వే విషయంలో సర్వేయర్లు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. అందువలన సర్వేయర్లు శిక్షణకు క్రమం తప్పకుండా హాజరై జాగ్రత్తగా అన్ని అంశాలను క్షుణ్ణంగా విని అర్థం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో రైతులు, ప్రజల అవసరాలకు అనుగుణంగా శిక్షణ పొందిన వారికి సర్వే పనులు లభిస్తాయని తెలిపారు. గత రికార్డులను పరిశీలిస్తూ క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించి సర్వే విధానాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శిక్షణ పొందుతున్న సర్వేయర్ల కు సర్వే సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

# బాధిత మిత్రునికి ఆర్థిక సహాయం



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 27 : బాధిత మిత్రుడు శాంతి ఫోటో స్టూడియో నిర్వాహకుడు పాలోజి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు .తోటి మిత్రులు ఫోటోగ్రాఫర్లు కలిసి రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యంతో పాటు భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఫోటోగ్రాఫర్ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముత్యాల ప్రభాకర్ రెడ్డి, ఎల్లారెడ్డిపేట ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు అజీముద్దీన్, ఉపాధ్యక్షులు మారోజు కుబేర స్వామి, పాద శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుపతి, కోశాధికారి శ్రీధర్, హరీష్, ఏం డి ఫక్రుద్దీన్ ,ఎండి షాదుల్, నరసింహ చారి, శంకర్, బస్వాపురం కృష్ణ, వేముల శ్రీధర్ నాగుల శివ, నరసింహులు, పెంజర్ల అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్‌లో నేర సమీక్ష నిర్వహించిన సీపీ గౌష్ ఆలం



చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 27 : కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ మంగళవారం తిమ్మాపూర్ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ స్థాయి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పోలీస్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని, సీసీసీ ద్వారా వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని సీపీ ఆదేశించారు. స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ తమ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లను తరచుగా సందర్శిస్తూ, ఎస్సైల పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి నెలా పోలీస్ స్టేషన్ వారీగా సర్కిల్ స్థాయిలో నేర సమీక్షలు నిర్వహించాలని తెలిపారు.ఆకస్మిక శాంతిభద్రతల సమస్యలను ఎదుర్కోవడానికి లాఠీ, హెల్మెట్ వంటి రైట్ గేర్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎస్‌హెచ్‌ఓలుగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై స్థాయి అధికారులు పోలీస్ స్టేషన్ మేనేజ్‌మెంట్‌ను సక్రమంగా నిర్వహించాలని, పోలీస్ స్టేషన్ మరియు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని స్పష్టం చేశారు.రికార్డుల నిర్వహణ, కేసుల వివరాలను సీసీటీఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు పొందుపరచాలన్నారు.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలోని స్వాధీనం చేసుకున్న వాహనాలను రికార్డుల్లో నమోదు చేసి, వేలం వేయడానికి పై అధికారులకు తెలపాలని సూచించారు.రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్, తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, పాయింట్ బుక్‌ల ఏర్పాటు, సమన్ల అమలు వంటి విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.డివిజన్‌ను సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కి ఏఎస్సై లేదా హెడ్ కానిస్టేబుల్‌లను ఇన్‌ఛార్జ్‌లుగా నియమించాలని, సెక్టార్లను సబ్-సెక్టార్లుగా విభజించి కానిస్టేబుల్‌లను కేటాయించడం ద్వారా క్షేత్ర స్థాయిలో సమస్యలను గుర్తించి ప్రజలకు మెరుగైన సేవలు అందించ వచ్చని సీపీ పేర్కొన్నారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారాన్ని సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు.గంజాయి, అక్రమ ఇసుక, పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలపై దృష్టి సారించి తగిన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి నిర్మూలనకు పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. పెండింగ్ వారెంట్లను అమలు చేయాలన్నారు. తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను "బ్లాక్ హెూల్స్" గా గుర్తించి, ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో రూరల్ ఏసిపి ఏఎస్పీ శుభం ప్రకాష్, తిమ్మాపూర్ ఇన్‌స్పెక్టర్ జి సదన్ కుమార్,ఎస్సైలు వివేక్ (ఎల్.ఎం.డి.),శ్రీనివాస్ (చిగురు మామిడి),నరేష్ (గన్నేరువరం) ప్రొబేష నరీఎస్సైలు అరుణ్,క్రాంతి,జగదీశ్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## లబ్దిదారులకు

# డబుల్ బెడ్ రూం ఇండ్లు అప్పగించాలి



**-జూన్ 10 లోపు మంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశ కార్యక్రమాలు నిర్వహణ**

**-పెద్దపల్లి లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలన**

**-పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు**

చురకలు ప్రతినిధి పెద్దపల్లి మే 27 : పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి, రాంపల్లిలో ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాన్ని మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ..డబుల్ బెడ్ రూమ్ సముదాయం వద్ద ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్లు , త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల పనులు పూర్తి చేశామని ఎమ్మెల్యే తెలిపారు. పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులను పూర్తి చేసి ఎంపిక చేసుకున్న లబ్దిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు అప్పగించాలని ఎమ్మెల్యే విజయరమణా రావు తెలిపారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఎంపిక చేసిన లబ్దిదారులకు ఇంటి తాళాలు అప్పగించి, ఇండ్లు శుభ్రం చేయించాలని, ప్రతి ఒక్కరికి ఓనర్ పేరు మీద విద్యుత్ మీటర్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. జూన్ 10 లోపు మంత్రి వర్యుల సమయం తీసుకుని వారి చేతులమీదుగా లబ్దిదారుల గృహ ప్రవేశం చేయించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే విజయరమణా రావు ఆదేశించారు.ఈ పర్యటనలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప మరియు సంబంధిత అధికారులు మరియు మాజీ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కాంట్రాక్టర్లు,డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి టెంపుల్,

# బోర్ వెల్ వేయించిన కేంద్ర మంత్రి



చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 27 : తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయము, స్థానిక కాలనీ ప్రజల నీటి అవసరాల కోసం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ బోర్ వెల్ వేయించారు. శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు, శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిందం నరసయ్య , బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర ఇటీవల కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి గుడి , స్థానిక కాలనీ ప్రజల నీటి అవసరాల కోసం దేవాలయ, కాలనీ చౌరస్తాలో బోర్ వేయించాలని వినతిపత్రం సమర్పించారు. ఆ సమయంలో తప్పకుండా బోరు వేయిస్తానని కేంద్రమంత్రి బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు బోర్ వెల్ వేసినందుకు దేవాలయ, కాలనీ అధ్యక్షులు చిందం నరసయ్య , బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర లు కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కు దేవాలయ కమిటీ , కాలనీ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు.